చెక్కు చేతఁ బెట్టుకోగా సెలవుల నవ్వు నీకుఁ
జిక్కె నేఁడు మరి వేరె చింత యేఁటికే
దక్కె నీకు వలపులు దంత సున్నాఁడు విభుఁడు
మొక్కలపు వెరగుతో మోన మేఁటికే ॥ చెప్పి ॥

నిట్టూర్పు నించఁగాను నిక్కఁగుచములమీఁద
యిట్టె పులకలు నిండె నేర మేఁటికే
జట్టిగొని వేడుకలు చనవు లాతఁడె యిచ్చె
వట్టి అలుకతోఁ దల వంచ నేఁటికే ॥ చెప్పి ॥

పానుపుపై నుండఁగాను బలిమి శ్రీవేంకటేశుఁ
డానుక నిన్నుఁ గలసె నార మేఁటికే
నీనోము లీడేరె నీమొ(మ)గఁడు నిన్ను మెచ్చె
కోనల బొమ్మజంకెన కొస రేఁటికే ॥ చెప్పి ॥ ౮

పాడి

మానుసులకుఁ దరమా మరి యిపు డిదె కాక
అనుకొని సేసే పనులెన్నుపు నేఁతలు ॥ పల్లవి ॥

నిండు గొల్లతనమున నీకె తగెనయ్యా
కొండ యెత్తినట్టి గొల్లల నీపలు
గంధపురాకాసివేఁటకాఁడవు నీ కమురును
దుండగపుటారజాతు(తా) రపోనాలు ॥ మాను ॥

యిల దేవపిండిమపయ్యెన యాటలయ్యా
బలుసముద్రాలుఁగి వారపపిపు
అలరు కామునిఁ గిపుడు అనువఁ కెఁ జెల్లునయ్యా
చలమరి బ్రహ్మతోడి చయ్యాటలు ॥ మాను ॥

కొయ్యరాచవాఁడవు కోరి నీకు నప్పెనయ్యా
పుయ్యక దూలమున్నాని పోరాటాలు
ఇయ్యెడ శ్రీవెంకటేశ యేలితి పదాయివేల
నెయ్యాన నన్నుఁ గూడితి నిలిచెఁ బైకొసరు. ॥ మాను ॥ ౯

ముఖారి

మనుప చేసు నీవు మగవాఁడవు
  తగ చొక్కుజాతి గాను తలవయ్య నీవు ॥ పల్లవి ॥

వేఁకపు వెన్నెలమ్ముగ్గు వేడుక నామోము నిగ్గు
  చీఁకటినీలపుగీము జిగి నీమోము
యేఁకట నీటుసు నాకు నేఁటిపొంచు నన్నంత
  తాఁచినాఁడవద్దు వద్దు దలవయ్య నీవు ॥ మగు ॥

కలువరేకులమించు కలికి నీకనుసొంపు
  జలజపుచూపు నీ వాయలచూపు
యెలమితో నింపు చిందు కేపూరి కేపూరు
  తొలఁకు గచ్చులు మాని తొలవయ్య నీవు ॥ మగు ॥

తనరుఁ గొండల తరతరము నావురము
  మిసుకువజ్రపుచేసు మించు నీమేను
ఘనుఁడ శ్రీ వెంకటేశ కలయు నీరతులలోఁ
  దనిసి నే చొక్కు జైతిఁ దలవయ్య నీవు ॥ మగు ॥ 17

భూపాలం

మూలనున్నవారి మమ్ము ముంగిటవేసీఁగాక
  వోరి వచ్చీఁగాక నే సోదించఁగలనా ॥ పల్లవి ॥

వెన్నెలవె వెండలంటూ వేగించె తనకుఁగాను
  నన్ను నవ్వీఁ దనతో నే నవ్వఁగలనా
విన్నిచెమటలవాన చిత్తడిపాటైన నా
  వన్నె లంటీఁ దన్ను నే జంకించఁగలనా ॥ మూల ॥

పాయ మిది ఘరమంటాఁ బరికె నాతోమాట
  చాయలు దాఁక నాడీ మాటాడఁగలనా
కాయంపుఁబులకలచే గజిబిజియైన నాపైఁ
  చేయు వేసీఁ దన చేది చెల్ల దనఁగలనా ॥ మూల ॥

లలిత

ఇక నేలయ్య మా యెదమాటలు
మొకమొక మెదుటనె ముయికి ముయాయ || పల్లవి ||

సుదతికి నీచూపు సూసకమై చెలువొందె
కది సాకెచూపు బాసికము సె కాయ
మెదుర నీకు నాకెకు నిద్దరి మీచిఋనవ్వు
వెదచల్లు కప్పురపు విడెము లాయ || ఇక ||

తొయ్యలికిఁ జేసన్నఁ దోరణపుఁజీఁ రాయ
మెయ్యెడఁ దొయ్యలిమోహ మిడుదో డాయి
యియ్యెడ నామెడ యియిద్దరి సరసములు
కయ్యముఎలేని కంణదారా లాయి || ఇక ||

నెలఁతకు నీమోవి సిచ్చ కొత్తవింమిలాయ
పొలఁతిమోవి నీకు ముప్పము లాయి
మెలమి శ్రీ వెంకటేశ యిద్దరి మీనాటములు
కలకాలమును మెకుఁ గాణాచు లాయి || ఇక || 24

255-వ రేకు శంకరాభరణం

మానవుగా మమ్మ నేల మగనాలిఁ జెనకేవు
కానీ కానీవే యింకాఁ జాలదా || పల్లవి ||

దక్కె నీకుఁ జాలదా తను రుసమిజో నీవు
వెక్కసాన యాటిసేసి వేసుకొన్నది
మొక్కల మది వాలదా మున్ను త్రిపురాంగనలఁ
జిక్కించి పీఁకటితప్పు సేసినది | మాన ||

చెల్లె నదె వాలదా చేకొని రేపల్లె నీవు
గొల్లెతల మానములు కొల్లగొన్నది
అల్లది చాలదా నరకాసురుఁడు దెచ్చుకొన్న
పెల్లగు కామినులనుఁ బెండ్లాడినది || మాన ||

వసగె సోబనాలు పైపైనె పేరఁటాండ్లు
    యెసఁగా దనక వీధు లేఁగించరే
    జాడతో వాయించరె పంచమహావాయిద్యాలు
    యీడనె పెండ్లికట్నా లియ్యిరె యిద్దరికి ॥ విందు ॥
పొత్తుల విందులు దెచ్చి బువ్వమున నిడరే
    హత్తి గంధాక్షత లీరె అందరు నేఁడు
    నిత్తెమై శ్రీ వెంకటాద్రి నిలయుఁ డీకృష్ణుఁడు
    తత్తరాన సీతెఁ గూడె దగ్గరి సేవించరే. ॥ విందు ॥ 55

రామక్రియ

ఇంతట నిద్దుర విచ్చేసి యింతిఁ గూడితేఁ గనక
    వంతుకు నిన్ను జాణదేవర వనవచ్చును ॥ పల్లవి ॥
తనలోనె తలపోసి తప్పక చూచేవేళ
    వనితను దేవకన్య యనవచ్చును
    పనివి నిన్నుఁ దలఁచి పాటలు వాడేవేళ
    అనుగు గంధర్వకాంత యనవచ్చును ॥ ఇంత ॥
వలపట్టి విరహాన జలకేళి సేయువేళ
    అలివేణి నాగకన్య యనవచ్చును
    చలుపకుఁ జంద్రకాంతశిలపైఁ బొరలువేళ
    అలికిన చంద్రకన్య యనవచ్చును ॥ ఇంత ॥
శ్రీ వెంకటేశ నీవు చెలియఁ గూడినవేళ
    ఆపటించి విజలక్ష్మి యనవచ్చును
    వోవల నీ సొమ్ములలో వురమున మోచువేళ
    దేవి యలమేలుమంగ దిష్ట మనవచ్చును. ॥ ఇంత ॥ 56

పాడి

వెలఁగుమాసినసుద్ది చెప్పఁజాల కుందేవు
    యెలఁగము కైదప్పు రెండు మోచేవో ॥ పల్లవి ॥

## శుద్ధవసంతం

తిట్టనేర్తునా నిన్ను దీవించ నేరుతుఁ గాక
దిట్టనై నీకు మోహించు తెరవ నేఁ గాక ॥ పల్లవి ॥
కోరి నీ వేమి సేసినఁ గోపగించ నేరుతునా
నేరుపునఁ జెక్కు నొక్క నేరుతుఁ గాక
సారె నిన్ను వెంగెమాడి జరయఁగ నేరుతునా
ఆరీతినె నిన్నుఁ గొనియాడ నేర్తుఁ గాక ॥ తిట్ట ॥
ఏకాంతమై చూచి వుదాసీనము సేయ నేర్తునా
నీకు నేఁ బ్రియము చెప్ప నేరుతుఁ గాక
ఆకడ నీనిట్టూర్పుల కదే మన నేర్తునా
దీకొని నీ యలపెల్లఁ దీర్ప నేర్తుఁ గాక ॥ తిట్ట ॥
కామించి మొక్కఁగ నిన్నుఁ గాదు దొబ్బ నేరుతునా
నేమమునఁ గాఁగిలించ నేరుతుఁ గాక
గోమున శ్రీవెంకటేశ కూడితివి దాన సేసి
యీ మేలు మరవ నే నెంతైన నేర్తునా ॥ తిట్ట ॥ 94

## మంగళకౌశిక

సొరిది నీ జాడ లెల్లఁ జూచుట గాక
మెరవు హితము చెప్ప నే నెంత విభుఁడా ॥ పల్లవి ॥
నీవే నే నైతే నిలుచుందువా ఆడ
సోవరి నామేలు సొరగించుదువు గాక
పూవే పిందైతే పూఁప లనే మాఁట లేల
దేవనీరి ఠ (సొ?)మువనెఁ జెప్పి చూపుఁ గాకా ॥ సొరి ॥
తమకమే కలిగితే దప్పుల మాటాడుదువా
అమరి నాతో నెకత మాడుము గాక
కమలమే కలువైతేఁ గడచేయ మొగుచునా
సమమై కాంచనములజాడ నుండుఁ గాక ॥ సొరి ॥

గొంటు( దనమున నే( గోపగించు కుందాననా
వొంటి( దలవంచు కొద్ద నుండనా నేను
వెంటనై నే( జలపట్టి దగ్గర కుందాననా
అంటు ముట్టు గలదాన నాద నుంటి నేను || ఇందు ||

కాంతు(డు కొంగుపట్టి(గా( గైకొన కుందాననా
అంతలోనె పరవశ మందనా నేను
వింత దీర నన్ను( గూడె శ్రీవెంకటేశ్వరు(డు
వింత రాజసుల విఱ్ఱవీ(గనా నేను || ఇందు || 125

## సామంతం

విన్నవింపరాల యింపు వేమారు( దనతో
మన్నిక నే( జేసేదేమి యిక( దనచిత్తము || పల్లవి ||

చెప్పరాని చూపరాని చిత్తములో మర్మము
అప్పుడము నాలోని అదియాస యిదిగో
కప్పియు( గప్పగరాని కన్నులలో మర్మము
విప్పి మెరిసే చక్కని తనరూపె పో || విన్న ||

పట్టియు( బట్ట(గరాని పాయములో మర్మము
ముట్టుపట్టి పతిపేంది మోహా మిదిగో
కుట్టియు( గుట్ట(గరాని కుచముల మర్మము
పొట్ట( బొడుగున రేగే పులకలు పో || విన్న ||

అందియు నంద(గరాని ఆయముల మర్మము
పొందదీ( బరవశాల సంగతిదివో
కందువ శ్రీవెంకటేశు( గలసిన మర్మము
పొందినె యీతని గోరికురుతులె పో. || విన్న || 126

272-వ రేకు

## లలిత

చెల్లు( జెల్లు నీకు నాకు సిగ్గు మర(గు
మెల్లభావము గంటి మీ(క నేల మర(గు || పల్లవి ||

వదనమునఁ బవ్వళించు వరము కువగిపులపుడు
అదె దంతములఁ గుందము లలరిము లనిలములు
అవి నెరిఁగె చెలి సీయుష్మనవు జలనిధికి
పొదిగి నవనిఘలములఁ బొదమె నదె కనవే ॥ ఇటు ॥
కాఁగిటను శ్రీవెంకటగిరి ముకుందుడు
మూఁగిన వరము లెల్ల ముంగిటను
వేఁగమీరిన రకులవెమట లను జలనిధికి
ఆఁగి యిటు నపనఘము నాయఁ గదవే ॥ ఇటు ॥ 202

సామంతం

నేనే మెఱుఁగుదు నీవూ నెఱుఁగుదువు
పూనిన రు(రి?)త్తమాటలు భూమి నెప్పురేప్పురా ॥ పల్లవి ॥
తలఁచినట్టె నీవు దగ్గరి వచ్చేసితివి
వలపు లంటె నిటువంటె నుండురా
పొలసి నేఁ జూడఁగానె చూచితివి నీవు నట్టె
చెలిమి లోలోని యాస కిది దృష్టాంతమురా ॥ నేనే ॥
నంటి నానవ్వులు నీనవ్వులు నొక్కటాయ
యెనసిన యింపులకు నీగురుతేరా
పొసర నిద్దరికిని వొక్కమాటే పులకించె
తనువు లొక్కటౌటకు తారుకాణ లివిరా ॥ నేనే ॥
రాణించి నేఁ గోరినట్టే రతి నీవు నేసితివి
ప్రాణము లెరవుగాని భావ మిదిరా
జాణవు శ్రీవెంకటేశ జంటవాయ మిద్దరము
నాణెపు వేడుకలెల్ల నాకు నీకె తగురా. ॥ నేనే ॥ 203

బౌళి

ఎవ్వరితోనైనాఁ జేయుమీ మాయలు
రవ్వలఁ బెట్టఁగ నేము రాఁపువారమా ॥ పల్లవి ॥

మాటాడనివారి మాటాడించఁబోతే
కాటించి యెగ్గులుఁ దప్పునే
పోటిదొరలతోఁ బొందులు సేసితే
సాటికిఁ బేటికి జంపులెకావా ॥ వద్దె ॥

పూరకున్నవారి నొడివట్టితేను
బీరాలతో వట్టిపెనఁగరే
యీరీతి శ్రీవెంకటేశుఁడు గూడెను
నేరుపులకెల్ల నేసరిగాదా ॥ వద్దే ॥ 258

294-వ రేకు కన్నడగౌళ

ప్రియములెల్లా నీవి బిగువు నావి
దయలేనిదాన నేలో తగిలేవా కాని ॥ పల్లవి ॥

చెక్కులు నీవు నొక్కఁగ సిగ్గువడ్డదాన నేను
యెక్కుడికెక్కిన మాట లేమాడేవు
మొక్కులు నీవు మొక్కఁగ మోనానవుందాన నేను
చొక్కుల నీ కేనాటి చుట్టమనో నేను ॥ ప్రియ ॥

సరసము నీవాడఁగ జంకించినదాన నేను
యెరవులపొందు నాతో నేల నేసేవు
సిరసు నీవు ముట్టఁగ చెనకకుందాన నేను
సరిగా నీ కెటువలెఁ జవులైతి నేను ॥ ప్రియ ॥

నీవు గాఁగిలించుకోఁగ నివ్వెరగందితి నేను
చేవదేరెఁ బను లెంత నేసేవు నీవు
శ్రీవెంకటేశ్వర నన్నుఁ జేకొని కూడితి విట్టె
సేవగా నిచ్చక మెంత నేసితినో నేను ॥ ప్రియ ॥ 259

భైరవి

మామాటవినవెకొంత మన్నించి నీవు
నీమనసు కోరికల నేరుపులలోనా ॥ పల్లవి ॥

గట్టిగా నీరతులలోఁ గలసి భోగించఁగాను
యెట్టుండెనో నీచిత్త మెఱఁగ నేను
యిట్టె శ్రీవెంకటేశ యేలితివి నన్ను నీవు
మట్టులేని నాకోరిక మన్నింతువయ్యా. ॥ మగు ॥ 270

296-వ రేకు కొండమలహరి

ఏమిసేతు నీసుద్దుల కేమంటిను
దోమటిఁ గొంగువట్టఁగ తొలఁగి పోరాదు ॥ పల్లవి ॥

అత్తల నిత్తల నీకు ఆపె నేను సంతఁగాను
పొత్తుల నవ్వునవ్వేవు పో పో నీవు
చిత్తజమదమెకాని సిగ్గువడే దెఱఁగవు
కొత్తలుగా నీతో నేము కోపగించరాదు ॥ ఏమి ॥

తప్పక యిద్దరము పాదాలు నీకు నొత్తఁగాను
చెప్పరాని మాటాడేవు చీ చీ నీవు
కుప్పళించెజవ్వనాన కొంకుగొన వెఱఁగవు
యిప్పుడు నీతో మాకు నెదురాడరాదు ॥ ఏమి ॥

యిసుదెస నీతో నేము ... తయిలాడఁగాను
తొరలఁ [illegible] ంచేవు తో తో నీవు
కెరలి శ్రీవెంకటేశ ...దుమీఁదు నెఱఁగవు
పరగ నీరతుల నే పచ్చిసేయరాదు ॥ ఏమి ॥ 271

సాళంగనాట

మెచ్చితిరా నిన్ను నేను మేఁటి వాడవు
యిచ్చకురాల నైతిని యిఁక నేఁటిమాటలు ॥ పల్లవి ॥

మచ్చరముమాని నీతో మాటాడినది వోలు
వొచ్చి యంతలోనె నన్నుఁ గొంగువట్టేవు
యెచ్చి యెక్కినట్టివాని కేనుగ గుజ్జన్నమాట
యిచ్చట నీవల్లఁగంటి మిఁక నేఁటిమాటలు ॥ మెచ్చి ॥

వుసురన నీకు నేలె వొగిఁ దలవంచనేలె
పసిబాలవాయేమె పదఁతి నేఁడు
అసు(సః)దు శ్రీవెంకటేశుఁ డలమేల్మంగ నీవు
పొంగ నాతఁడుగూడి పూఁచి కొసరుదురా ॥ దూరు ॥ 291

## ఆహిరి

వట్టిచనవులఁబోతే వాసిగలదా
నెట్టన నీకు మొక్కితే నీవె మెచ్చేవూ ॥ పల్లవి ॥

మన్ననగలకాంతలు మాటలాడఁ జెల్లుఁగాక
వున్నవారు మాటాడితే నొద్దికలౌనా
విన్నా విననియట్టు కన్నాఁ గననియట్టు
సన్నల మెలఁగితేనె జాణతనముగాకా ॥ వట్టి ॥

ననుపుగలుగువారు నవ్వినా నమరుఁగాక
వనితలెల్లా నవ్వితే వాడికలౌనా
పెనఁగినాఁ బెనఁగక బిగిసినా బిగియక
మనసులో మెలఁగుటే మంచిదిగాకా ॥ వట్టి ॥

అలమేలుమంగను నే నంటిముట్టఁ జెల్లుఁగాక
వెలుపలివా రంటితే వేడుకలౌనా
నెలవై శ్రీవెంకటేశ నీవు నన్నుఁ గూడితివి
బలిమి మెరయుటే పంతముగాకా ॥ వట్టి ॥ 292

## హిందోళవసంతం

అమ్మవారు నయ్యవారు నందనె కూచున్నవారు
యిమ్ముల నిద్దరూ జాణ లేమందమే ॥ పల్లవి ॥

వొల్లున నవ్వీ నతఁడు గుట్టున నున్నది యాకె
తెల్లవారుదాఁకా మాఁటదిద్దనెపట్టె
పల్లద మాతనివంక పంతము లీచెలివంక
యిల్లిదె యిద్దరూసరె యేమందమే ॥ అమ్మ ॥

